# పత్రికా ప్రకటన

**తేది: 25.08.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్ ఆధ్వర్యంలో “ఆధునిక కన్నడ కావ్యం – మాండలిక వైవిధ్యాలు” అన్న అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమానికి కోలారు మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కన్నడ విభాగాధిపతి డా.సి.ఎ.రమేష్ విచ్చేసి ప్రసంగిస్తూ... ఆధునిక కన్నడ కావ్యాల్లో మాండలిక వైవిధ్యాల గురించి అనేక ఉదాహరణలు తెలిపారు. నవోదయ, నవ్య, సమన్వయ, దళిత కావ్యాలపై తేడాలను గురించి వివిధ పద్ధతుల్లో భాషలకు ఎలా వాడుతారో తెలిపారు. ద్రావిడ భాషల్లో ఉన్న కవులు కవిత్వాలు సమానమైన సారాంశాన్ని పొందివుంటుందని తెలిపారు. కవులు స్థానిక పదాలని కవిత్వాల్లో ప్రభావం కోసం చాలా బాగా వాడుతారని తెలిపారు. చాలా మంది కవులు ద్రావిడ మూలాల నుంచి వచ్చిన శబ్దాలను ఉపయోగించారన్నారు. కేవలం కన్నడ భాషలో మాత్రమే కాకుండా తమిళం, తుళు, మలయాళం, తెలుగులో కూడా ఇలాంటి ప్రయత్నాలు కనబడుతుందని, అది కవిత్వానికి అందాన్నిస్తుందని తెలిపారు.

వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వర్శిటీలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య బి.ఎస్.శివకుమార్... ప్రత్యేక ఉపన్యాసకులు రమేష్ గారు ప్రస్తావించిన విషయాలు ద్రావిడ తులనాత్మ సాహిత్యానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్ మాట్లాడుతూ... కన్నడ విభాగం ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక ఉపన్యాసాలన్నీ విద్యార్థులందరికీ ఎంతగానో ఉపయోగపడేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అందరు విద్యార్థులకు ఈ ఉపన్యాసాలు చేరాలన్న ఉద్దేశంగా ప్రత్యక్షంగానే కాకుండా ఆన్‌లైన్ లింకులను సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ ఉపన్యాసాలను యూ–ట్యూబ్ ఛానెళ్లలో సైతం పొందుపర్చడం జరుగుతుందన్నారు.

అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన డా.సి.ఎ.రమేష్‌ను వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయలలిత, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DRAVIDIAN UNIVERSITY


ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ,
ಕನ್ನಡ ಭಾಷೆ ಮತ್ತು ಅನುವಾದ ಅಧ್ಯಯನ ವಿಭಾಗ, ಕುಪ್ಪಂ
ವಿಶೇಷ ಉಪನ್ಯಾಸ
ಹೊಸಗನ್ನಡ ಕವಿತೆಗಳಲ್ಲಿ ಹಲವು ಕನ್ನಡಂಗಳು
ಸಂಪನ್ಮೂಲ ವ್ಯಕ್ತಿಗಳು :
ಡಾ. ಸಿ.ಎ.ರಮೇಶ್,
ಪ್ರಾಧ್ಯಾಪಕರು,
ಸರ್ಕಾರಿ ಪ್ರಥಮದರ್ಜೆ ಮಹಿಳಾ ಕಾಲೇಜು,
ಕೋಲಾರ
ಅಧ್ಯಕ್ಷತೆ :
ಡಾ.ಬಿ.ಎಸ್.ಶಿವಕುಮಾರ್,
ಡೀನ್, ಭಾಷಾ ನಿಕಾಯ,
ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ
ದಿನಾಂಕ : 23.08.2023, ಬುಧವಾರ
ಸ್ಥಳ : ಕನ್ನಡ ಭಾಷೆ ಮತ್ತು ಅನುವಾದ ಅಧ್ಯಯನ ವಿಭಾಗ,
ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಕುಪ್ಪಂ






ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ,
ಕನ್ನಡ ಭಾಷೆ ಮತ್ತು ಅನುವಾದ ಅಧ್ಯಯನ ವಿಭಾಗ, ಕುಪ್ಪಂ
ವಿಶೇಷ ಉಪನ್ಯಾಸ
ಹೊಸಗನ್ನಡ ಕವಿತೆಗಳಲ್ಲಿ ಹಲವು ಕನ್ನಡಂಗಳು
ಸಂಪನ್ಮೂಲ ವ್ಯಕ್ತಿಗಳು :
ಡಾ. ಸಿ.ಎ.ರಮೇಶ್,
ಪ್ರಾಧ್ಯಾಪಕರು,
ಸರ್ಕಾರಿ ಪ್ರಥಮದರ್ಜೆ ಮಹಿಳಾ ಕಾಲೇಜು,
ಕೋಲಾರ
ಅಧ್ಯಕ್ಷತೆ :
ಡಾ.ಬಿ.ಎಸ್.ಶಿವಕುಮಾರ್,
ಡೀನ್, ಭಾಷಾ ನಿಕಾಯ,
ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ
ದಿನಾಂಕ : 23.08.2023, ಬುಧವಾರ
ಸ್ಥಳ : ಕನ್ನಡ ಭಾಷೆ ಮತ್ತು ಅನುವಾದ ಅಧ್ಯಯನ ವಿಭಾಗ,
ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಕುಪ್ಪಂ
MAXHU